వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కందుకూరు : గణపతి బప్పా మోరియా నినాదాలతో ప్రజలందరూ ఉత్సాహంగా వినాయక చవితి వేడుకలకు సన్నద్ధమవుతున్న వేళ, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తన నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు మన జీవితాలలోని ప్రతి బంధకాలను తొలగించి సుఖశాంతులు, ఐశ్వర్యం ప్రసాదించాలని, గణనాథుని ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. వినాయక చవితి పండుగ కేవలం ఆనందానికి మాత్రమే కాకుండా, సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించే వేదిక కావాలని పట్టణం, గ్రామాల్లో యువత, మహిళలు, వృద్ధులు అందరూ కలసి భక్తిశ్రద్ధలతో పాల్గొని వినాయక చవితిని పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు..

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 27 ఆగస్టు, 2025 | 4 పేజీలు

కోవూరులో వేడుకగా స్త్రీ శక్తి విజయోత్సవ సభ

భారీగా తరలివచ్చిన మహిళా గణం కిక్కిరిసిన సభా ప్రాంగణం -తాత ఎన్టీఆర్ భావజాలాలను ముందుకు తీసుకెళ్తున్నారు లోకేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అన్న నినాదాలు హోరెత్తాయి. తరలివచ్చిన మహిళాగణంతో కోవూరు వీధులు కిక్కిరిశాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై ఆనందహేళి వెల్లివిరిసింది. కోవూరులోని తాసిల్దారు కార్యాలయ ఆవరణలో దాదాపు 5వేల మంది మహిళామణుల సమక్షంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఆధ్యంతం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు హాజరుకాగా మహిళలు వారికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు పాలనలో జరిగిన లబ్ధిని వివరిస్తూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పలువురు మహిళలతో ముచ్చటించి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళా సాధికారత ఎలక్షంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పారు. మహిళా శక్తికి నిదర్శనమే ప్రశాంతిరెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడమని ఉద్ఘాటించారు. డ్వాక్రా మహిళలకు గ్రూపులో వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కార్యక్రమం కింద అకౌంట్లో 15000 జమ చేశారని, ప్రతి నెల ఒకటవ తేదీన ఇంటింటిక ి పెన్షన్ అందజేస్తూ ఆదుకుంటున్నారన్నారు.

ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తాం

జిల్లాలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ఎంపీగా తనవంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా మహిళలు మంచి ఆలోచనలతో ముందుకు వస్తే ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా తగిన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మహిళలు ముందుకు రావాలని, అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి పాలన నుంచి నేటి వరకు మహిళాభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నారన్నారు. యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి రూపొందించిన సంక్షేమ కార్యక్రమమే స్త్రీ శక్తి పథకమన్నారు. ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం అని ఎలా గుర్తుంటుందో అదే రోజు రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన స్త్రీ శక్తి పథకం కూడా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కానుకగా ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. దీపం- 2 పథకం ద్వారా ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందచేస్తూ లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా చేయూతనిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఘనంగా సత్కరించారు. టీడీపీ నాయకురాలు, మాజీ ఎంపీపీ యాకసిరి వెంకటరమణమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు బండి విజయలక్ష్మి, సంఘ సేవకురాలు కె.సుభద్రమ్మ, సంఘమిత్ర పొదుపు సంఘ అధ్యక్షురాలు సిహెచ్ రమ్య, డీఎస్సీ లో 4 జాబ్స్ సాధించిన దాసరి ద్వివర్ణ లక్ష్మి, ఆశా వర్కర్ దార్ల కామేశ్వరమ్మ సన్మానం అందుకున్నారు.

ప్రజలకు వేమిరెడ్డి దంపతులు
శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వినాయక చవితిని పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ మరియు కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలకు ఆయురా రోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని వారు ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే గణనాథున్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించాలని సూచించారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిన విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలకు వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా, ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని, స్వామి వారి ఆశీసులతో జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు.

పోలీస్ అనుమతితో
వినాయక విగ్రహాల ఏర్పాటు చేసుకోవాలి. డీఎస్పీ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పోలీస్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డిఎస్పీ .వేణుగోపాల్ తెలిపారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఆత్మకూరు ఇంచార్జ్ సిఐ వేమారెడ్డి ఆత్మకూరు ఎస్సై జిలానీలతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించి, ముందుగా ఆత్మకూరు డివిజన్ ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు అనుమతి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో విగ్రహ ఏర్పాటు వివరాలు తెలిపి సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా అనుమతులు పొంది భక్తి పార్వసంగా పవిత్రంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 651 విగ్రహాలు ఏర్పాటు కు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో మద్యం సేవించడం డీజే చిందులు అశ్లీల నృత్యాలు,ఇతర గొడవలు జరగకుండా చూసుకోవాలని,వీటి నివారణ కొరకు వినాయక విగ్రహ కమిటీ ఏర్పాటు చేసుకొని భక్తితో పండగ నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ కె.వేణుగోపాల్ తెలిపారు.విగ్రహాలు ఏర్పాటు చేసిన మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు ఇతర విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.పవిత్ర వాతావరణంలో పండగను నిర్వహించుకోవాలని సూచించారు.

8న స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా
అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ
అరిగెల సాయి సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విద్యుత్ స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకం గా, విద్యుత్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 28 నిరసన ప్రతిజ్ఞ లు చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా నెల్లూరు నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టడం జరుగుతుంది అందుకు గాను ఉదయం 10:00 గం ఎలకు వి ఆర్ కాలేజ్ విఆర్సి మైదానానికి చేరుకోవాలని అక్కడ నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని ప్రతిజ్ఞ చేయడం జరుగుతుంది కావున. కావున నెల్లూరు నగర సమితి సభ్యులు, శాఖా కార్యదర్శులు అందరూ, నగర పార్టీ సభ్యులు అందరు ఈ కార్యక్రమం లో పాల్గొనలనిసిపిఐ జిల్లా కార్యాదర్శి అరిగెల శాయి ఒక ప్రకటనలో కోరారు

రామిరెడ్డి ఆక్రమణలను
ప్రజల ముందుంచాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007లోనే ప్రభుత్వ అనుమతులతో నేను క్వారీ ఏర్పాటు చేశాను. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కానీ

2లో

బీసీల రిజర్వేషన్లకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి మండల్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: మాజీ ముఖ్యమంత్రి, మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ మండల్, బీసీ రిజర్వేషన్లకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన 107వ జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా తాము ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు తెలిపారు. గొప్ప మహోన్నత వ్యక్తులలో మండల్ ఒకరని, ఆయన ఆశయాలు నేటి యువతకు, విద్యార్థులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన తొలుత విద్యాభ్యాసం అనంతరం, మెజిస్ట్రేట్ గా ఉద్యోగం పొంది సేవ చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. నివాళులర్పించిన వారిలో మల్లికార్జునరావు వెంకటేశ్వర్లు మనోహర్ పలువురు పాల్గొన్నట్లు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశంలో డి ఎల్ డిపి

విశాలాంధ్ర-రాపూరు : మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఏఈ,ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ లతో నెల్లూరు డివిజన్ డెవలప్ మెంట్ అధికారిణి వసుమతి ఎంపి డిఓ భవాని సమీ క్షా సమావేశం లో మండలంలో జరుగుతున్న అభి వృద్ధి కార్యక్రమాలపై మరియు సర్వే లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు హౌసింగ్ ఏఈ రామకృష్ణ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో చంద్రయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఆంజనేయులు ,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు హౌ సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ భవన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నగరంలోని కొండాయపాలెం గేట్ కూడలి ప్రాంతంలో, బీసీ భవన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య కోరారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ భవన్ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడం ఏమిటని ప్రశ్నించారు. బీసీ భవన్ నిర్మాణం పూర్తయితే, ఎంతో మంది బిసి విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ఏపీ హైకోర్టు రాష్ట్రంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్స్ లోని వసతులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు గుర్తు చేశారు. జిల్లాలోని బీసీ బాల, బాలికల సంక్షేమ హాస్టల్స్ ను అధికారులు, తనిఖీలు చేపట్టి అపరిశుభ్రత పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ సంక్షేమ వసతిగృహాలలోని విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ వంటి అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమస్యల పై జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ కు వినతి రూపంలో విన్నవించినట్లు తెలిపారు.

8 వరకు చర్చి ఉత్సవాలు

విశాలాంధ- తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో వేలంగిని మాత చర్చి ఉత్సవాలు ఈనెల 29 నుంచి ప్రారంభిస్తామని చర్చి ఫాదర్ లుక్ రాజ్ తెలిపారు .పాత్రికేయుల సమావేశంలో చర్చి ఫాదర్ మాట్లాడుతూ వచ్చేనెల సెప్టెంబర్ 6, 7 ,8 తేదీలలో అధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. అందరికీ అనుకూలంగా వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు రోజులపాటు పోలీసు శాఖ వారి సహకారంతో శాంతి భద్రతలు పర్యవేక్షిస్తారని తెలిపారు. మహాలక్ష్మి పురం నుంచి బీచ్ వరకు పంచాయతీరాజ్ రహదారిని పటిష్టం చేయడంలో సహకరించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, స్థానిక నేత వీరబోయిన గంగాధర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సహాయక ఫాదర్ పీటర్ చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని కృష్ణపట్నం గ్రామం చంబన్ వీధికి చెందిన బత్తల వెంకమ్మ ఈనెల 11వ తేదీ నుంచి కనబడటం లేదని ఆమె కుమారుడు కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఎస్సై శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ఈమె వయస్సు 65 సంవత్సరాలు ఉంటుందని, కుటుంబ కలహాల కారణంగా ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు పోలీసులు తెలిపారు. ఆమె ఆచూకీ ఒక టీం ను కూడా పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈమె ఎవరికైనా కనిపిస్తే తక్షణం స్థానిక పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని ఆయన కోరారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కేసు కూడా నమోదు చేయలేదని బాధితుల మొర

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలం లోని గమల్లపాలెంలో వడ్ల దళారి దండు వెంకటేష్ సన్నాఫ్ వెంకటసుబ్బయ్య వయస్సు 30 సంవత్సరాలు 26 మంది రైతుల వద్ద ధాన్యం సేకరించి డబ్బు చెల్లించకుండా మోసం చేశారని మీడియా సమావేశంలో వెల్లడి చేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఇతను కోవెలపాలెం నివాసి అని తెలిపారు. నమ్మకంగా వడ్లు కొలుస్తూ, డబ్బులు ఇస్తూ ఉండేవాడని తెలిపారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని సుమారు రెండు కోట్ల రూపాయల వరకు 26 ఉంది రైతుల వద్ద డబ్బు చెల్లించకుండా మోసం చేసినట్లు తెలిపారు .స్థానిక నాయకులు, పోలీసులు కలిసి ఎన్నిసార్లు తీర్మానాలు రాసిన ప్రయోజనం లేదని వాపోయారు .అందరం చిన్న, సన్నకారు రైతుల మేనని పోలీస్ స్టేషన్లో గోడు వెల్లపోసుకున్న కనీసం కేసు కూడా నమోదు చేయలేదని వాపోయారు .ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి ని కూడా కలిశామని తెలిపారు .ఎప్పటికీ సుమారు రెండు సంవత్సరాలు అయినా ఒక నయా పైసా కూడా మాకు ముట్టలేదని రైతులు మొరపెట్టుకున్నారు. ఎవరి దగ్గర కన్నా వెళ్లిన వారు నన్ను ఏమి చేయలేరని ఎగతాళి చేస్తున్నట్లు తెలిపారు. అన్నం పెట్టే రైతుకే సున్నం పెట్టే దళారిని కఠినంగా శిక్షించి మా డబ్బులు ఇప్పించాల్సిందిగా వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రావుల సురేష్ ,మన్నెం కేశవయ్య, కుమార్ శ్రీనివాసులు ,రావుల రమణయ్య, ఏపూరి రామయ్య ,మన్యం జనార్దన్ ,మన్యం రాజయ్య ,మన్యం గోపాల్ ఇతర బాధిత రైతులు, పాల్గొన్నారు

స్త్రీ శక్తి పథకం వలన మహిళలు సంతోషంగా ఉన్నారు

విశాలాంధ్ర : రాపూరు : నెల్లూరు జిల్లా ప్రజా రవాణా అధికారిణి షెక్ షమీ మ్ మంగళవారం రాపూరు ఆర్టీసి డిపోని సంద ర్శించారు.ఈ సంద ర్భంగా విలేకరుల సమావేశంలో షమీమ్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు ప్రభుత్వరవాణా బస్సుల్లో ఉచితప్రయాణం సంతోషంగా ప్రయానిస్తున్నారని నెల్లూరుజిల్లాలో ఆగష్టు 15 నుండి సోమవారం వరకు 11,41,000 మంది మహిళలు, రాపూరు డిపో లో 1,05,000 మంది మహిళలు ప్రయాణించారాని తెలిపారు. దీనికి గాను నాలుగు కోట్ల పది లక్షల ఆదా యం సమకూరిందని తెలిపారు. బస్సు సీట్లు పూర్తి స్థాయిలో నిండి ఉన్నా కూడా బస్సు ఆపి ప్రయాణికుని ఇష్ట ప్రకారం ఎక్కి అవకాశం ఇవ్వా లని, డ్రైవర్ కండక్టర్ ప్రయాణికుని తో మర్యాద పూర్వకంగా మెలగాల ని సలహా ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో సిబ్బంది కొరత ఉందని, రాపూరు డిపో లో కూడా 20 మంది త్వరలో భర్తీ చేయనున్నామని తెలి పారు. డిమాండ్ కు అనుగుణంగా బస్సులను అన్ని మార్గాల్లో విజయ వంతంగా నడుపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్ వై. అనిల్ కుమార్,ఎస్ టి ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

మదర్ థెరిసా 115వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కావలి: ఈరోజు కావలి ప్రజావైద్య శాలలో. ప్రముఖ వైద్యనిపుణులు, మాజీమునిసిపల్ చైర్మన్ డాక్టర్ న్. ప్రభాకర్ నాయుడు పర్యవేక్షణ లో.వివిధ స్వచ్ఛంద సంస్థలగౌరవ అధ్యక్షులు, షేక్. బాష, మరియు, స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకుల ఆధ్వర్యంలో. విశ్వమాత మదర్ థెరిస్సా 115వ జయంతి వేడుకలు మొదటి గ.మదర్ థెరిస్సా చిత్రపటమునకు పుష్ప మాలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మదర్ థెరిస్సా కు 1962లో పద్మశ్రీ, 1972లో నెహ్రూ అవార్డు, 1979లో నోబెల్ బహుమతి, 1980లో భారత రత్న అవార్డులు లభించాయి,మదర్ థెరిస్సా మరణించే నాటికి 123దేశాలలో, 610 సంఘాలు కలిగి, ఎయిడ్స్, కుష్టు, క్షయ, వ్యాధి గ్రస్తులకు, ధర్మ శాలలు, అనాధ శరణాలయాలు, పాఠశాలలు స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాలకు,వ్యాధి గ్రస్తులకు ఎనలేని సేవలు అందించారు. మిషనరీస్ అఫ్ చారిటి సభ్యులు, ఇప్పటికి ఎన్నోవిశిష్ట సేవలు అందిస్తున్నారు.పై కార్యక్రమంలో...రత్నమ్మ ఫౌండేషన్ ఎం. ప్రసాద్ రావు, మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, వాయిస్ అఫ్ ముస్లీమ్ మైనారిటీ, మొఘల్ సలీమ్ బేగ్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష, సంయుక్త సేవా సంస్థ జి. సురేంద్ర,అపద్భాందవ సేవా ట్రస్ట్ డాక్టర్ దామా మధుసూధన రావు,టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, జాగో షేక్. జమీర్,లోక్ సత్తా, ఎం. మాలకొండారెడ్డి, షేక్ రఫీ అహమ్మద్ ఎంపీజే,దివ్యాంగుల నేస్తం టీసీ. మాల్యాద్రి,విశ్రాంత హెడ్మాస్టారు అజిత్ బాబు, సామాజిక కార్యకర్తలు మహబూబ్ బాష, ప్రభాకర్, విజయ్ దేవరకొండ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముందుంచాలి: ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి) నేను టిడిపి అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు జరిగాయి. చట్టవిరుద్ధంగా 143 కోట్లు పెనాల్టీ విధించారు. నేను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్ చిట్ ఇచ్చింది కూడా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే గుర్తుచేశారు.ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా, వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజాసేవకంటే వ్యాపారాలకు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన కళ్యాణమండపం, ఇల్లు, ఇంజనీరింగ్ కాలేజ్, స్కూలు అన్నీ ఆక్రమణలతో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నారన్నారు. డ్రోన్ ల సహాయంతో క్వారీలో నా ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీషీటర్లతో నిరంతరం బెంగళూరు నుండి మాజీ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా ఉన్న ప్రతాప్ రెడ్డి కావలి ని గంజాయి కి కేంద్రంగా మార్చారని, తన అనుచరులు చందు, చైతన్య, ప్రసన్నల ద్వారా గంజాయిని అమ్మించారని తెలిపారు. 83 రోజులు జైల్లో ఉన్న కాకాని కావలికి వచ్చి ప్రజలను ఉంచగొడుతున్నారని అన్నారు. కాకాణి నిజాయితీగల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు, కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని, ఆ తర్వాత నా క్వారీకి రావాలని, నేను రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, నేను తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని అన్నారు. మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికీ తెలుసునని, కావలిలో శాంతిని భంగం చేసే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు. కావలిలో 70 కోట్ల మనీ స్కామ్ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి దీనితో సంబంధముందన్నారు. మూడు కోట్ల రూపాయల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు. సుభాని బ్యాంక్ అకౌంట్లు, ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కావలి ప్రజల అభ్యున్నతి కోసం నేను త్రికరణ శుద్ధిగా శ్రమిస్తున్నానని, ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రతిపక్షాలు కావలిలో కక్షలు, వర్గాలు రేపడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. నన్ను నమ్మి గెలిపించిన కావలి ఓటర్లందరికీ కృతజ్ఞతలన్నారు. గెలిచి ఏడాది మూడునెలలు పూర్తయ్యాయని, ఈ కాలంలో నా శరీరాన్ని, జీవితాన్ని, వ్యాపారాన్ని, కుటుంబాన్ని పక్కన పెట్టి ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. కావలి ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, బీద గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, అల్లం హనుమంతరావు, బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, ఆవుల రామకృష్ణ, జ్యోతి బాబురావు, మాలేపాటి నాగేశ్వరరావు, కొండూరు పాలిసెట్టి, పొట్లూరు శ్రీనివాసులు, మహ జన సైన్యం సురేంద్ర, తిరువీధి ప్రసాద్, మొగిలి కల్లయ్య, ఏగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, ఉప్పుటూరి బాల గురుస్వామి, గంగినేని వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

స్మార్ట్ రేషన్ కార్డులతో అవినీతిని నిరోధించవచ్చు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం:గత ప్రభుత్వ హయాంలో రేషన్ షాపులు, వాహనాల షాపుల ద్వారా జరిగిన అవినీతిని కట్టడి చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందని నలదలపూరుతెలుగుదేశం నాయకులు మన్నం కృష్ణ అన్నారు. మంగళవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ లో భాగంగా స్థానికనాయకులు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. .ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన వసూళ్లను తప్పనిసరిగా అధిగమించాలి: డిప్యూటీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం వారాంత సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు సమీక్షలో పాల్గొని మాట్లాడుతూ డబుల్ ఎంట్రీ, నాట్ ట్రేస్డ్, రోడ్డు వైడనింగ్ లో తొలగింపు వంటి అసెస్మెంట్ల యొక్క వివరములను కార్యాలయానికి అందించాలని ఆదేశించారు.కొత్తగా నిర్మించిన అదనపు అంతస్తుల నిర్మాణాలను టాక్స్ పరిధిలోకి తీసుకురావాలని, రిజిస్ట్రార్ కార్యాలయం వారు పంపిన ఐజిఆర్ఎస్ కు సంబంధించి ఆన్లైన్ పని పూర్తయ్యేటట్లు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. బకాయి దారులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని, సెప్టెంబర్ 13 వ తారీకు శనివారం లోక్ అదాలత్ ఉంటుంది కాబట్టి 50 వేల రూపాయలకు పైన ఉన్న బకాయిదారులకు అందరికీ నోటీసులు జారీ చేసి వాళ్లందరూ లోక్ అదాలత్ కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా తాగునీటి కొళాయి పన్నుల వసూళ్లను కూడా వేగవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ విభాగ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామంలోని బోంతల సంగంలో మృతి చెందినబోలా వీరమ్మ పార్థవ దేహాన్ని సంద ర్శించి వారి కుటుంబ సభ్యులను పరామార్శించి మంగళవారం వీరమ్మ అంత్యక్రియలకు గోనుపల్లి టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈగ రాజారెడ్డి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఫ్లోరోసిస్ నివారణ నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర- కలువాయి : జాతీయ ఫ్లోరోసిస్ నివారణ మరియు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మం గళవారం మండల కేంద్రం కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. డాక్టర్ దివ్య (డిస్ట్రిక్ ఫ్లోరోసిస్ కన్సల్టెంటు)కార్యక్రమం నిర్వహించారు. ఫ్లోరోసిస్ వలన పళ్ళు, శరీర భాగాలు పాడవుతాయని తెలియజేసినారు. మండలములోని పర్లకొండ ప్రాథమిక పాఠశాలలో సర్వే నిర్వహించి చిన్నపిల్లల్లో పళ్ళ మీద మచ్చలు వచ్చు దశలోనే కనుగొనివో ఫ్లోరోసిస్ వ్యాధి నుండి రక్షించవచ్చని తెలిపారు. ఫ్లోరోసిస్ వలన మెడ కండరాలను, భుజం యొక్క కండరాలను గట్టిపరుస్తుందని , కాళ్ళు వంకర పోవటం జరుగుతుందని ఇటువంటి వారికి ప్రభుత్వం ద్వారా వాకర్స్, స్టిక్స్ మెడకు ధరించి పట్టీలు మరియు వివిధ సాధనాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం.విజయలక్ష్మి వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు చవితి సంబరాలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివరిపాలెం మండలం అత్తింటివారి పాలెం అంగన్వాడీ సెంటర్ లో సీడీపీఓ మాధవిలత సూచనల మేరకు సూపెర్వైజర్ సునీత అధ్యక్షతన వినాయక చవితి ముందస్తు సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. పూజలు చేసిఎటువంటి విఘ్నాలు లేకుండా మొదటగా వినాయకుడుని పూజించాలని వినాయక చవితి పండుగ ప్రత్యేకత గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ సునీత స్కూల్ టీచర్ వి. రవి, పీస్ నాగ దుర్గ, అంగన్వాడీ కార్యకర్తలు రాధ, భారతి,ఆయా ప్రసన్న గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రపంచ కారుణ్యమూర్తి మదర్ థెరిసా

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు ఫైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ భారతరత్న మదర్ తెరిసా ప్రపంచ కారుణ్యమూర్తి పేద ప్రజలకు ప్రేమ తత్వాన్ని అందించిన త్యాగశీలి అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షులు కరీముల్లా ,నయీమ్ భాష ,రసూల్ ,బషీర్, మనోజ్, బాబు ,పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి: ఏఓ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవ సాయ శాఖ అధికారి కె. వి.శేషారెడ్డి అన్నారు. మంగళవారం వలేటివారిపాలెం మండలం లోని చుండి రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల యాజమాన్య పద్ధతులు ,ఆధునిక వ్యవసా యంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ యంత్రాల సర్వే లో రైతులు తమ దగ్గర ఉన్న ట్రాక్టర్, గొర్రు, నాగళ్లు ఇతర యంత్రాలను వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని తెలియచేసారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది రఘువీర హరికృష్ణ , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన బుర్రా

విశాలాంధ్ర- కందుకూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కుల,మత,జాతి భేదాలు మరిచి పండుగ శుభప్రదంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనే ఆకాంక్షించారు నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో భక్తులంతా తగిన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాల్గొనాలని సూచించారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నాయకులు

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలం లోని పోకూరు గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంను సచివాలయం సిబ్బంది తెలుగుదేశం నాయకులు ఘట్టమనేని చెంచు రామయ్య, సోమినేని తిరుమలరావు, నవులూరి సుబ్బానాయుడు, దొండి మద్దెల నాగభూషణం, గురిజాల బెంజిమెన్, బాబూరావుమరియు ఇతర నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ కార్డులతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొంద వచ్చని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రేషన్ ప్రక్రియలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు "వినాయక చవితి" వేడుకలు

విశాలాంధ్ర కందుకూరు : కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో మంగళవారం ముందస్తుగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు భక్తి,శ్రద్ధలతో గణపతి కి పూజలు చేసారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత అలవర్చుకో వాలన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడు తూ కుల, మత,జాతి భేదాలు మరచి పండుగను శుభప్ర దంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కర స్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర -మర్రిపాడు: విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ నిమిత్తం సమగ్ర శిక్ష,నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 30 న ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఆత్మకూరు నందు మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుందని మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి తెలిపారు.ఈ క్యాంపు నకు 6 నుంచి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని,వీరికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉపకరణాలకు సిఫారసు చేస్తారని తెలిపారు.దివ్యాంగ విద్యార్థులు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,సదరం సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,యూడీఐడి గుర్తింపు కార్డు తీసుకొని క్యాంపుకు హాజరు కావాలని అన్నారు.శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలింకో సంస్థ ద్వారా వినికిడి యంత్రం,వీల్ చైర్,సీపీ చైర్,రొలేటర్స్,ఎంఆర్ కిట్,బ్రెయిలీ కిట్ మొదలైన ఉపకరణాలు త్వరలో అందజేయబడతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

చవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్సై

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వినాయక చవితికి వినాయక విగ్రహాలను పెట్టుకునే వారు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని లింగసముద్రం ఎస్సై ఎం.నారాయణ తెలిపారు . ఈ సందర్భంగా లింగసముద్రం ఎస్సై నారాయణ మాట్లా డుతూ వినాయక చవితి వినాయక విగ్రహాలను మండపాల వద్ద ప్రతిష్ఠించి పండుగ జరుపుకునే వారు పోలీసు వారి పర్మిషన్ తీసుకొనుటకు గణేష్ ఉత్సవ్ నెట్ అనే వెబ్సైట్ ఓపెన్ చేయగానే గణేష్ ఉత్సవ్ 2025 ఆన్లైన్ పర్మిషన్ పోర్టల్ ఓపెన్ అవుతుందని అందులో అప్లై ఆర్ ఉన్నచోట మీ మొబైల్ నెంబర్ ను ఎంటర్ చేసి జనరేట్ ఓటిపి పైన క్లిక్ చేసిన తర్వాత మీ మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుందని అన్నారు అక్కడ వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే అప్లికేషన్ ఫారం ఓపెన్ అవుతుందని అన్నారు.అక్కడ అన్ని వివరాలు పూర్తి చేసిన తర్వాత అప్లికేషన్ పోలీస్ కు వస్తుందని అన్నారు. దాని తనిఖీ చేసి అనుమతి ఇస్తామని అన్నారు గణేష్ ఉత్సవములు జరుపుకునే వారందరూ నిబంధనలు తప్పక పాటించాలని హెచ్చరించారు.

సచివాలయం సిబ్బంది

విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు :ఎంపిడివో

విశాలాంధ్ర -వలేటివారి పాలెం: సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలే తప్ప విదులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బంది ని హెచ్చరిం చారు. మంగళవారం అయ్యవారిపల్లి సచివాలయం ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగావిధులకు గైర్హాజరు అయిన సర్వేయర్ టి. సింగయ్య కు జీతము నిలుపుదల చేయాలని పంచాయతీ కార్యదర్శి గణేష్ ను ఆదేశించారు. సచివాలయంలో జరుగుతున్న స్మార్ట్రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలోపాల్గొని పర్యవేక్షించారు.మొత్తం 552 కు గాను 126 కార్డుల పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ నరేంద్ర దేవ్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలనీ, సేవల విషయంలో చిత్తశుద్ధి తో ప్రేమతో పని చేయాలని సిబ్బంది ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

ఇసుక అక్రమ రవాణాపై నిషేధమున్న బే ఖాతారు

చోద్యం చూస్తున్న అధికారులు పట్టించుకునే నాధుడే కరువు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ఇటు రెవెన్యూ అటు పోలీస్ అధికారులు చోద్యం చూస్తున్నారు. పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, అక్రమార్కులు జేబులు నింపుకుంటున్న వైనం. వివరాల్లోకి వెళితే కలువాయి మండలంలో పెన్నా పరివాహక గ్రామాలైన రాజుపాలెం, నూకనపల్లి, తెలుగు రాయి పురం, గ్రామాలలో అనధికారికంగా ఇసుక రీచ్ లో ఏర్పాటు చేసుకొని నిషేధము ఉన్న, ఇసుక అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, అధిక లోడుతో మితిమీర వేగంతో రాకపోకలతో ఆ గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఇంత అక్రమ రవాణా సాగుతున్న మైనింగ్ అధికారులకు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు, నిత్యం అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఈ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

గణేష్ ఉత్సవాలకు ఉచిత విద్యుత్తు

ధన్యవాదాలు తెలిపిన గణేష్ ఉత్సవ కమిటీ

విశాలాంధ్ర:-మనుబోలు : ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సహృదయంతో ఈనెల 27 నుండి జరిగే వినాయక చవితి నవరాత్రుల పందిర్లలో కావలసిన విద్యుత్తుని "ఉచితంగా" ఇవ్వాలని నిర్ణయించడంను ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మని ఏం సి డైరెక్ట్ బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చిన్న చిన్న పల్లెల్లో, బస్తీలలో భక్తితో ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని ఈనెల 13వ తేదీన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ని సమితి పెద్దలు కలిసి విజ్ఞప్తి చేయగా వారు ప్రభుత్వంతో చర్చించి మండపాలు అన్నింటికీ ఉచితంగా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని నిర్ణయించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రివర్యులు నారా లోకేష్ కి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ కి ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి కోరిన మేరకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు,ఎలాంటి రుసుములు లేకుండా ఇవ్వడము,అన్ని స్థాయిలలో అధికార యంత్రాంగం స్థానిక గణేశ ఉత్సవ సమితి సమన్వయంతో వినాయక నవరాత్రులను విజయవంతం చేయాలని నిర్ణయించడంతో పాటుగా ఉచిత విద్యుత్తు కూడా ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సర్వేపల్లి నియోజకవర్గం ఏ ఎం సి డైరెక్టర్ బోలా శీను కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కడా చైర్మన్, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రకాశం చిత్తూరు నెల్లూరు జిల్లాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం శుభసూచకం అని అన్నారు. ప్రజలు తలపెట్టిన ప్రతి మంచి పనిలో విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విజయాలు చేకూరాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు.

ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ నందు ఉన్న నలంద వరల్డ్ స్కూల్ నందు వినాయక చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మట్టితో తయారుచేసిన వినాయకుని కి విశేష పూజలు చేయడం జరిగింది అన్ని రకాల పిండి వంటలతో మహా నైవేద్యం సమర్పించారు ఈ వేడుకలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నలంద వరల్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఫహీమ్ సార్ మాట్లాడుతూ వినాయక చతుర్థి అనే పండుగ చారిత్రాత్మక ప్రత్యేకత కలిగినదని వర్షాకాలంలో వచ్చే వర్షపు నీరు అనుగుణంగా చెరువులో వచ్చే మట్టితో వినాయక ప్రతిమలను చేసి అనేక రకాల ఔషధ గుణాలున్న పత్రాలతో పూలతో పండ్లతో పూజలు చేయడం ద్వారా మనమందరం ఆరోగ్యాన్ని ఆనందాన్ని పెంపొందించుకోగలమని తెలియజేశారు ఇందులో భాగంగానే నలంద వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా మేడం మాట్లాడుతూ విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుని పూజించడం ద్వారా మనము అనేక ఆటంకాలు నుండి తప్పించబడి సర్వసుఖాలను పొందుతామని తెలియజేశారు విద్యార్థులు ఈ సందర్భంగా మట్టి ప్రతిమలతోనే పూజ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తల్లిదండ్రులు జయప్రదం చేశారు.

స్పీకర్ అయ్యన్నపై కాకాణి పోలీస్ లకు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోని వేదయపాళెం పోలీస్ స్టేషన్ లో పోలీసులపై దుర్భాషలాడిన శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రునిపై శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, డిసిసిబి మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగామాజీ మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థల్లో ఒక ఉన్నతమైన బాధ్యతను నిర్వర్తించే స్థానం గౌరవ శాసనసభ స్పీకర్ స్థానంశాసనసభ స్పీకర్ గా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రులు అనకాపల్లి జిల్లా రావికమటం మండలంలో దొండపూడి గ్రామంలో కొత్తకోటసిఐ,ఎస్ఐ ల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం.ఎస్కార్ట్ ఆలస్యమైందని అయ్యన్నపాత్రుడు పోలీసు అధికారులను తిట్టడం, టిడిపి నాయకులు ఈలలు వేయడం, చప్పట్లు కొట్టడం బాధాకరం. పోలీసుల ఆత్మాభిమానాన్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా అయ్యన్నపాత్రుని వ్యాఖ్యలు ఉన్నాయి. ప్రముఖ ఛానల్స్అన్నీ అయ్యన్నపాత్రుడు పోలీసు అధికారులను దుర్భాషలాడటం ప్రసారం చేశాయి.పోలీసు సంఘాలు అయ్యన్నపాత్రుని వ్యాఖ్యలపై స్పందించకపోవడం గమనార్హం. పోలీస్ వ్యవస్థ మీద, పోలీసుల మీద మాకు గౌరవం, నమ్మకం ఉన్నాయి.కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో ఎక్కడా పోలీసులను ఒక్క మాట కూడా అగౌరవంగా మాట్లాడలేదు.పోలీసు సంఘాలు విలేకరుల సమావేశం నిర్వహించి, జగన్మోహన్ రెడ్డి అవినీతిపరులను పరామర్శించడానికి వచ్చారని మాట్లాడారు న్యాయస్థానాలు మమ్మల్ని దోషులుగా నిర్ధారించలేదు, పోలీసు సంఘాలు మాత్రం మమ్మల్ని దోషులుగా నిర్ధారించేసింది. పోలీసు సంఘాలు తమ సొంత పోలీసు అధికారులపై పక్షపాత వైఖరి ప్రదర్శిస్తుంది. అధికార పార్టీ నాయకులు మాట్లాడితే భరిస్తాం, ప్రతిపక్ష నాయకులు పోలీసుల పేరు ఎత్తినా భరించంఅన్నట్లు పోలీసుసంఘాలు వ్యవహరిస్తున్నాయి. గతంలో పోలీసుల పేరు ఎత్తితేనే మాపై కేసులు పెట్టించిన నెల్లూరు జిల్లా ఎస్పీ, కొత్తకోట సిఐ, ఎస్సై లను దుర్భాషలాడిన అయ్యన్నపాత్రునిపై కేసు నమోదు చేసి,అరెస్టు చేస్తారని భావిస్తున్నాం.పోలీసు వ్యవస్థ తమ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా, రాత్రి, పగలు తేడాలేకుండా సమర్ధవంతంగా పనిచేస్తుంది. పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతింటే, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంది. నెల్లూరు వేదాయపాళెం పోలీస్ స్టేషన్ లో స్పీకర్ అయ్యన్నపాత్రునిపై ఫిర్యాదుచేయడం జరిగింది. కూటమి నేతలు పోలీసులపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఖండి స్తుంది. అయ్యన్నపాత్రునిపై వెంటనే కేసు నమోదు చేసి, చర్యలు చేపట్టవల్సిందిగా ఎస్పీ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

విద్యుత్ అడిషనల్ లోడ్ వాలంటరీ స్కీమ్ పొడిగింపు

విశాలాంధ్ర -ముత్తుకూరు: విద్యుత్ మీటర్లు ఉన్న వారు అడిషనల్ లోడ్ కోసం 2,000 చెల్లించాల్సి ఉందని, అయితే వాలంటరీ స్కీం కింద కిలోవాట్కు 1000 రూపాయలు చెల్లిస్తే చాలని ఈ స్కీం డిసెంబరు ఆఖరి వరకు పొడిగించడం జరిగిందని విద్యుత్ శాఖ డి. ఈ .రాము తెలిపారు. అంటే ఇప్పటికే విద్యుత్తు మీటర్ ఉండి గతంలో మీటర్ కొనుగోలు చేసే సమయంలో ఒక కిలో వాట్ మాత్రమే డబ్బులు కట్టి మీటర్ పొందిన వ్యక్తులు ప్రస్తుతం అదనంగా వాడుతున్న లోడుకు అవసరమైనటువంటి విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలంటే తప్పనిసరిగా అడిషనల్ లోడ్ ఒక కిలో అవార్డు తిరిగి 50 శాతం డిస్కౌంట్తో ప్రభుత్వం ఇచ్చిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జనవరి ఒకటి నుండి విద్యుత్ శాఖ దాడులు చేస్తే ఒక కిలో వాట్ కు డబ్బులు చెల్లించి వాడుకుంటున్న వారు కిలో వాట్ కంటే అదనంగా విద్యుత్తు వినియోగించినట్లయితే దాడులు చేసిన సమయంలో వారిపై పెనాల్టీ అధికంగా విధించబడుతుందని ఈ విషయాన్ని ప్రతి లబ్ధిదారుడు గుర్తుంచుకొని రాయితీపై ఇస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు : మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 28 వతేదీ గురువారం రాపూరు మండ ల స్థాయిలోని లైన్ డిపార్ట్మెంట్ అధి కారులుకు,ఎ.ఎస్.ఓ.,జెడ్ పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు,సర్పంచ్ లు, అందరూ పంచాయితీ కార్యదర్శుల కు ఒక రోజు వర్క్ షాప్ ను, శిక్షణ తరగతి నిర్వ హించటం జరుగు తుందని - తప్పక 100% హాజరు కావాలసినదిగా తెలియజెయడం జరుగుతుందని ఎంపిడిఓ భవాని తెలిపారు.

కాకాణికి వినాయకచవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -మనుబోలు: నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి వినాయక చవితి శుభాకాంక్షలు 2029 ఎలక్షన్లో సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది జగనన్న సారధ్యంలో ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలు అందించాలనిమీరు చేసే ప్రతి కార్యం ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయం చేకూరాలని, వినాయక చవితి పండుగ రోజున మీరందరూ ఆనందంగా గడపాలని మనసారా కోరుకుంటూ సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్ అన్నారు.

ఆత్మీయ విందులో మంత్రి అనగాని

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నెల్లూరు మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్లు అందించిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రితో పాటు నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి త్రిసభ్య కమిటీలో సభ్యులైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ వేమిరెడ్డి దంపతులను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం మరియు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యేలు ఇంటూరు నాగేశ్వర రావు, కాకర్ల సురేష్ చర్చించుకున్నారు. ఈ భేటీలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పర్యావరణ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ ఛైర్మన్ జెడ్ శివప్రసాద్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకాని పూజితకు ఫోటో ఫ్రేమ్ బహూకరణ

విశాలాంధ్ర - మనుబోలు: నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజితకు ఫోటో ఫ్రేంను అందజేశారు. మాజీ ఎంపీటీసీ చలగల దయాకర్,ఆయన వెంట రాష్ట్ర మాజీ నెట్ ఆఫ్ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్, జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ గురువింద పూడి పార్థ ఉన్నారు.